## ఆర్‌డిఒ ఆకస్మిక తనిఖీ



బిట్రగుంట,అక్టోబర్21,ప్రభాతవార్తఃబోగోలు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కావలి ఆర్‌డిఒ వంశీకృష్ణ సోమవారం ఆకస్మికంగ తనిఖీ చేశారు.ఆర్‌డిఒ కార్యాలయంలోని పలు రికార్డులను కంప్యూటర్ గదిని పరిశీలించిన మీదట సిబ్బందితో సమావేశమయ్యారు.ఈసందర్భంఆయన మాట్లాడుతు రెవెన్యూ సదస్సులను గురించి,ప్రజల సమస్యల పరిష్కారంలో తీసుకుంటున్న చర్యలపై పలు సూచనలు చేశారు.సమావేశంలో తహసిల్దార్ మలిశెట్టి సురేశ్‌కుమార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ అమర వీరుల్లారా అందుకోండి మా జోహార్లు




**కలిగిరి, అక్టోబర్21, ప్రభాతవార్త;** దేశంకోసం , ప్రజలప్రాణ రక్షణకోసం అహర్నిశలూ పనిచేసి అదే దేశంకోసం అమరులైన ఓ పోలీస్ అమర వీరుల్లారా! అందుకోండి మా నీరాజనాలంటూ పోలీసులు అమర వీరులకు జోహార్లు అర్పించారు.సోమవారం పోలీసుల మరవీరుల దినోత్సవాన్ని కలిగిరి సర్కిల్ పరిదిలలోఉన్న కలిగిరిలో నిర్వహించారు.ముందుగా కలిగిరి సిఐ ఆద్వర్యంలో యస్ఐ పోలీసు శిబ్బంది అమర వీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల విధ్యార్డులు ర్యాలీ నిర్వహించగా సుఐ ఆద్వర్యంలో పోలీసులు ర్యాలీ నిర్వహించి అనంతరం కలిగిరి బస్టాండు సెంటరులో విధ్యార్డులు మానవ హారం నిర్వహించారు. ఈసందర్బంగా సిఐ వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రజలు ఈనాడు సుఖశాంతులతో ఉన్నారన్నామన పోలీసులు దేశరక్షణకై సరిహద్దుల్లో పోరాడుతూ దేశబద్రను కంటికి రెప్పలా కాపాడుతున్నారన్నారు. శత్రుమూకలు ఎప్పటికప్పుడు ఏదోరకంగా మన భూబాగంలోకి సొచ్చుకొనొ వచ్చి మారణ హోమం చేయాలనే కుఠిల ప్రయత్నాలను మన జవాన్లు ఎప్పటికప్పుడు తిప్పికొడుతూశత్రువుల గుండెల్లోనిద్ర పోతున్నారన్నారు. అయినా శత్రువులు ఏదోరకంగా మన వారిని ఎర్కొన్న సమయంలో మన జవాన్లు పోరాటంలో కొందరు అమరులౌతున్నారన్నారు.వారి పోరాట స్పూర్తికి చిమ్నంగా మనం అక్టోబర్21న పోలీసు అమర వీరుల దినోత్సవాన్ని జరుపుకుంటు న్నామన్నారు. నేటివిధ్యార్డులుకూడారేపటి భావి భారతపౌరులుగా తయారై కన్నవారికీ, ఉన్నఊరుకూ మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో యస్ఐఉమాశంకర్ పోలీస్ శిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## సీతారామపురం ఘనంగా అమరవీరుల దినోత్సవం



**సీతారామపురం అక్టోబర్ 21 ప్రభాతవార్త** : పోలీసు అమరవీరులు దినోత్సవం సందర్భంగా ఎస్ఐ శివకృష్ణారెడ్డి రక్షక వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 1959 అక్టోబర్ 21 లడఖ్ ప్రాంతంలో జరిగిన శత్రుపోరాటంలో పది మంది కేంద్ర రిజర్వు బలగాలు చైనా సైనికులతో పోరాడతు అమరులైయ్యారని అప్పటి నుండి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరులు సంస్మరణదినం జరుపుకుంటామన్నారు.అందులో భాగంగా ప్రస్తుతం పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు జరుపుతున్నామని అందులో భాగంగా స్దానిక ఎల్‌విఆర్ కళాశాల విద్యార్దులకు ఆయుధాల గురించి నేటి పోలీసు వ్యవస్ద మరియు రక్షక నిలయాలు అంటే ఏమిటి రక్షక భటులు వారి యొక్క విదుల గురించి వివరించామన్నారు.

## మానసిక, శారీరక ఆరోగ్యాలకు యోగా మంచిది రిథ్‌దేవ్ మహారాజ్ గురూజి




**కావలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** మానసిక, శారీరక ఆరోగ్యాలకు యోగాను మించిన సాధనం మరొకటిలేదని రిథ్‌దేవ్ మహారాజ్ గురూజి తెలిపారు. పతంజలి యోగాపీఠం హరిద్వార్‌నుండి విచ్చేసిన గురూజి సోమవారం రోటరిక్లబ్ ఆఫ్ కావలి ఆద్వర్యంలో శ్రీ లక్ష్మి ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ ఫిజియోథెరపి విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించారు. పర్సనాలిటి డెవలప్‌మెంట్, నైపుణ్యాల పెంపుదలలో యోగ ఎంతగానో దోహదపడుతుందని గురూజి తెలిపారు. నేడు సాధారణంగా విద్యార్థులు ఎదుర్కొనె చిన్నచిన్న శారీరక, మానసిక సమస్యలను యోగాభ్యాసాలద్వారా దూరం చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరసాండెంట్, రొటేరియన్ డాక్టర్ మాధవరెడ్డి, రోటరిక్లబ్ ఛైర్మన్ స్వర్ణలత, రొటేరియన్ నల్లూరి రవికుమార్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. కావలి బృందావనం కళ్యాణమండపంలో ఈ నెల 21వ తేది నుంచి 26వ తేదీవరకు ఉచిత ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావలి సీనియర్ యోగా సాధకులు నల్లూరి రవికుమార్ తెలిపారు. అనంతరం గురూజిని సత్కరించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధికి సంబంధించిన 46మంది లబ్దిదారులకు 46 చెక్కులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అందచేశారు. సోమవారం కావలి టిడిపి కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులను అందచేశారు. 13,07,894 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందచేసినట్లు ఎమ్మెల్యే దగుమాటి తెలిపారు. కావలి నియోజకవర్గానికి సంబంధించి మరో 70మందికి చెక్కులు రావల్సిఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, బీద గిరి, పమిడి రవికుమార్‌చౌదరి, న్యాయవాది వెంకటేశ్వర్లు, మేడికొండ సుకుమార్, మధుబాబునాయుడు, ఆవుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నివాసాల మధ్య బ్రాందీషాపు ఏర్పాటు చేయవద్దంటూ మహిళలు ధర్నా



**ఇందుకూరుపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం ఎక్సైజ్‌శాఖ నిబం ధనలు ఉల్లంఘించి నివాసాల మధ్య బ్రాందీ షాపు పెడితే ఒప్పుకునేది లేదని స్థానిక మహిళలు దర్నా నిర్వహించారు. దీని కారణంగా గంటసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో స్థానిక ఎస్సై నాగార్జున రెడ్డి ధర్నా నిర్వహించి వారికి సర్దిచెప్పి ధర్నాను విరమింపచేసి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ నిబంధనలు ప్రకారం బడి, గుడి నివాసాల మధ్య బ్రాందీ షాపు నిర్వహించకూడదని నిబంధన ఉన్నప్పటికి నిరంకుశంగా బజార్లో నివాసాల మధ్య బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కాబట్టి ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ఏర్పాటు చేసుకున్న బ్రాందీ షాపులను రద్దు చేసి ఊరికి దూరంగా పెట్టుకోవాలని మహిళలు కోరారు. ఏదీ ఏమైనా నివాసాల మధ్య బ్రాందీ షాపు ఏర్పాటు చేస్తే సహించేది లేదని మహిళలు హెచ్చరించారు.

## హైవే రోడ్డు పనులను పరిశీలించిన బీజేపీ ప్రతినిధి బృందం



**కందుకూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** బీజేపీ ప్రతినిధి బృందం మాలకొండ దగ్గర నుంచి సింగరాయకొండ వరకు జరుగుతున్నటువంటి హైవే పనులను పరిశీలించారు. ముఖ్యంగా కందుకూరు నుండి సింగరాయకొండ వరకు నాలుగు లైన్ల రహదారి ఏర్పాటు చేయాలని కందుకూరు నుండి మాచవరం గుడ్లూరు వెళ్లే రహదారిలో ఎర్రవాగు దగ్గర అండర్ బైపాస్ ఏర్పాటు చేయాలని, బడేవారిపాలెం దగ్గర పడమర వైపున ఎర్రవాగు పంది వాగు దగ్గర నిర్మిస్తున్నటువంటి బ్రిడ్జిలు, అత్తంతివారిపాలెం బస్టాండ్ దగ్గర నుండి ఎర్రవాగు బ్రిడ్జి దాటే అంత వరకు ప్రమాదమైన మలుపులు ఉన్నాయి. దానిని సరి చేస్తూ ఎర్రవాగు నుంచి బడేవారిపాలెం ఎస్సీ కాలనీ వరకు స్ట్రైట్‌గా రోడ్డు నిర్మాణం చేయాలని ఇప్పటికే ఈ మలుపుల వద్ద పలు ప్రమాదాలు జరిగాయని కొంత మంది ప్రాణాలు కూడా గాలిలో కలిసిపోయాయి. కాబట్టి ఈ మలుపులను సరి చేస్తూ స్ట్రైట్‌గా రోడ్డు వేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. పై అధికారులకు పార్లమెంటు సభ్యుల ద్వారా రాష్ట్ర అధ్యక్షులు వారి ద్వారా నేషనల్ హైవే మంత్రి వర్యులకు విన్నపాలు పంపిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో కందుకూరు భాజాపా కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు జొన్నాదుల రాఘవులు, బడేవారిపాలెం వాస్తవ్యులు, ఒంగోలు డాక్టర్‌గా ప్రాక్టీసు చేస్తున్న సీనియర్ భాజాపా నాయకులు కొమ్మి నర్సింగరావు, భాజాపా సీనియర్ నాయకులు తోగంటి శ్రీనివాసరావు, ఉన్నం సింహాద్రి, సర్వేయర్ పాల్గొన్నారు.

## రాళ్లపాడు ప్రాజెక్టుని పరిశీలించిన సీపీఐ నియోజకవర్గం కార్యదర్శి సురేష్‌బాబు



**కందుకూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త** : సోమవారం కందుకూరు నియోజకవర్గంలో లింగసముద్రం మండలంలో ఉన్నటువంటి రాళ్లపాడు ప్రాజెక్టుని ఆయన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బి.సురేష్‌బాబు మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టులో నీటి ని చూసి రైతులు ఆనందంతో ఉన్నారనిఈ సారైనా ప్రభుత్వం రైతులకు సాగు నీరు ఇవ్వాలని, గత పది సంవత్సరాల నుండి ప్రాజెక్టు కింద నీరు లేక రైతులు వరి సాగు చేయలేక భూములను బీడుగా పెట్టడం జరిగిందని, ఈ సారి కురిసిన వర్షాలకి ప్రాజెక్టు నిండుకుండలా ఉందని అదే విధంగా సోమశిల వరద నీళ్లు రావడంతో రాళ్లపాడుకి రావాల్సిన వాటా నీరు కూడా వస్తుందని, ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకుని రైతులకు సాగుకు నీళ్ల ఇవ్వాలని అదే విధంగా ప్రాజెక్టు కింద ఉన్న నూటమూడు గ్రామాలకు తాగునీరు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పూతల శ్రీనివాసులు, కసుకుర్తి సుబ్బారావు, పంట మాల్యాద్రి, ఎస్కే ఖలీల్ పాల్గొన్నారు.

## పోలీస్ త్యాగాల వల్లే సమాజంలో స్వేచ్ఛగా జీవిస్తున్నాం




**చేజర్ల అక్టోబర్ 21 ప్రభాతవార్త**పోలీసుల విధుల్లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజా రక్షణలో ఎందరో అసువులు బాసుతున్నారు.వారి కుటుంబాలకు అందరం తోడుగా ఉన్నామని పేర్కుంటు అటువంటి వారి త్యాగాలను గుర్తు చేసుకుంటు పోలీసు త్యాగాల వలన సమాజంలో స్వేచ్ఛగా ప్రజలందరు జీవిస్తున్నారని చేజర్ల ఎస్ఐ ప్రభాకర్ పేర్కున్నారు. చేజర్లలలో సోమవారం ఎస్ఐ ప్రభాకర్ ఆద్వర్యంలో అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు పోలీసు అమరవీరుల సేవలను కీర్తిస్తు పోలీసులు, విద్యార్దులు సంయుక్తంగా కలిసి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. పోలీస్ అమర్‌రహే అంటు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ విధులను నిర్వహించడంలో వెనుకంజ వేయకపోవడం,ప్రతి ఒక్క పోలీసు అధికారి స్పూర్తిగా తీసుకోవాలన్నారు. పోలీసు వ్యవస్ద సమర్దవంతగా పనిచేస్తే ప్రజలందరు సుఖంగా ఉంటారని అన్నారు. పోలీసులు విధులు ప్రతి ఒక్కరిలో ఉత్తేజం స్పూర్తి కలిగిస్తాయనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. విధి నిర్వహణలో అమరులైన వారి కుటుంబసభ్యులను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దగ్ధమైన షాపును పరిశీలించి బాధితుడిని పరామర్శించిన ముస్లిం ఐక్యవేదిక నాయకులు

**కందుకూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త** : కందుకూరు పట్టణంలోని ముస్లిం సోదరులు షేక్ రఫీ టైర్ల షాపు ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమైన సంగతి తెలుసుకుని కందుకూరు నియోజకవర్గ ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ మహబూబ్ భాషా ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది. బాధితుడిని పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని తిరిగి వ్యాపార రంగంలో పురోభివృద్ధి సాధించుటకు కృషి చేయాలని, అందులకు గాను ముస్లిం ఐక్యవేదిక తన పరిధిలో తగిన సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ సందర్భగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్ ఫజుల్లా, మునీర్ బాయి, ఎస్ఎం భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు వేగవంతం చేయాలి



**విడవలూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** మండలంలో ఎస్టీలను గుర్తించి వారికి ఆధార్ నమోదు వేగవంతంగా చేయాలని స్థానిక ఎంపిడివో కార్యాలయంలో మహిళా పోలీసులకు ఎంపిడివో నగేష్ కుమారి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఎస్టీలకు జన ధ్రువీకరణ పత్రాలు పొందుపరిచి తద్వారా ఆధార్ నమోదు చేయించాలి అధార్ కార్డులు ఉంటే ఎస్టీలకు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. ప్రతి ఒక్కరు వేగవంతంగా ఎస్టీలకు ఆధార్ నమోదు చేయించాలని తెలియజేశారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్



**విడవలూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ జిల్లా కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మండలంలో సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల్లో వీడియో కాన్ఫిరెన్స్‌లో కలెక్టర్ మండలంలో అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందించే విషయంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. అదే విధంగా వర్షాల పట్ల ఇబ్బందులు పడుతున్న గ్రామాలను గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడివో నగేష్ కుమారి, డిప్యూటీ తహశీల్దార్ సాయి చందు, ఈఓపిఆర్డి మస్తాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలకు మరమ్మత్తులు



**కందుకూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** మండలంలోని కోవూరు పంచాయతీలో వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. సోమవారం మండలంలోని కోవూరు పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో వీధి లైట్లకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ వీధి దీపాలు మరమ్మత్తులకు గురై వీధి దీపాలు వెలగడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. సర్పంచ్ పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది మరమ్మత్తులు చేశారు. వీధి దీపాలు మరమ్మత్తులు చేయించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా పొగాకు బ్యారన్‌లు నిర్మించవద్దు



**కందుకూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** పొగాకు బోర్డు అనుమతి లేకుండా అనధికారికంగా బ్యారన్ నిర్మాణాలు చేపట్టకూడదని 27 వేల కేంద్రం నిర్వహణాధికారి బి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. పామూరు రోడ్డులోని 27 వేల కేంద్రం నిర్వహణాధికారి సోమవారం ఆయన తన ఛాంబర్‌లో నూతన బాధ్యతలు స్వీకరించారు కర్ణాటక రాష్ట్రం హుసునూరు వేలం కేంద్రం నిర్వహణాధికారిగా పని చేస్తూ కందుకూరు 27 కేంద్రానికి బదిలీ అయ్యారు. విధుల్లో చేరిన అనంతరం ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ అనధికారిక బ్యారన్‌ల నిర్మాణం, అధిక పంట సాగు రైతులకు శ్రేయస్కరం కాదని తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని పొలాలు, బ్యారన్‌లు అధిక ధరలకు లీజుకు తీసుకోవద్దని తెలియజేశారు. అలా చేయడం వలన భవిష్యత్తులో ప్రశ్నార్ధకం అవుతుందని తెలిపారు. అంతే కాకుండా ప్రతి ఒక్కరూ విధిగా పచ్చిరొట్ట ఎరువులు విత్తనాలు చల్లాలని దీని వలన నేల సారవంతం అవడమే కాకుండా మంచి నాణ్యమైన పొగాకు పండుతుందని తెలిపారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్న మన పొగ నారు మడులలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, నీటి నిల్వ లేకుండా చేసుకోవాలని రైతులకు సూచించారు. కర్ణాటకలో జరుగుతున్న మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని అనధికార బ్యారన్‌లు పొగాకు బోర్డు అనుమతి లేకుండా నిర్మిస్తున్నారని, అలా నిర్మించడం పొగాకు బోర్డు చట్ట ప్రకారం నేరమని తెలియజేశారు. అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కొండబిట్రగుంటలో తూర్పు రాజగోపురం ద్వారబందం ప్రతిష్ట



**బిట్రగుంట, అక్టోబర్21, ప్రభాతవార్తః**బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం తూర్పు వైపున నూతనంగ షుమారు రెండుకోట్ల రూపాయలతో నిర్మిస్తున్న రాజ గోపురానికి ద్వారబంద ప్రతిష్టాకార్యక్రమం నిర్వ హించారు,వైఖానస సాంప్రదాయం ప్రకారం టిటిడి వేద పండితుల సూచనలతో ఈకార్యక్రమాన్ని ద్విగ్విజయంగ నిర్వహించారు,కావలి ఎఎంసి కమిటి మాజి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి ఆద్వర్యంలో ప్రత్యేక హోమము పూజలతో దీనిని ఏర్పాటుచేశారు .ఈ సందర్బంగ మన్నెమాల సుకుమార్‌రెడ్డి విలేఖర్లతో మాట్లాడుతు షుమార్ 2కోట్ల రూపాయలతో తూర్పువైపున రాజగోపురం మెట్లమార్గంను తాను,కావలికి చెందిన ఈతముక్కల చంద్రశేఖర్‌రెడ్డి కుటుంభ సభ్యులు కలసి నిర్మిస్తున్నట్లు తెలిపాడు.ఈతముక్కల చంద్రశేఖరరెడ్డి కుటుంబసభ్యులు ఇందుకోసం 50 లక్షలు విరాళంగ ఇవ్వగ మిగిలింది తామే భరిస్తామని ఆయన పేర్కొన్నారు.రెండు నెలల్లో ఈనిర్మాణప్రక్రియ పూర్తికానున్నట్లు చెప్పారు.గతంలో దేవస్థాన అభివృద్దికి సంబందించి రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌ని కావలి ఎంఎల్ఏ దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి దగ్గరకు తీసుకుపోయి రాజకీయాలకు అతీతంగ ఆయనతో చర్చించి పూర్తిచేయించేందురు తన సహకారాన్ని అందిస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ అరవ రాధాకృష్ణ, దేవస్థాన ప్రధాన అర్చకులు ఈపూరు సత్యన్నారాయణాచార్యులు,వైసిపి నేతలు కర్తం సురేందర్‌రెడ్డి, గండూరి శ్రీనివాసులు,పెండ్లి వెంకటేశ్వర్లు,సుకుమార్‌రెడ్డి మిత్రబృందం పాల్గొన్నారు.

## రీసర్వేతో గందరగోళంలో రెవిన్యూ రికార్డులు




**వలేటివారిపాలెం అక్టోబరు 21, ప్రభాతవార్త :** గత ప్రభుత్వహయాంలో చేపట్టిన రీసర్వేతో మండలంలోని రెవినూ ్యరికార్డులు తారుమారయ్యాయి.ఆన్‌లైన్ డేటాకు, రైతుల వద్దగల పట్టాదార్ పాస్‌బుక్‌డేటాకు, క్షేత్రస్దాయిలో గల పొలం విస్తీర్ణానికి పొంతన లేకుండా ఉంది. గతంలో పొలం కొనుగోలు చేసికొని,రిజస్ట్రార్ కార్యాలయంలో రిజస్టర్ చేసుకొని పట్టాదార్ పాస్‌పుస్తకంలో కొనుగోలు విస్తీర్ణంగా నమోదైన భూమిని సైతం ఫ్రీహోల్డ్ విస్తీర్ణంగా నమోదు చేశారు.దీంతో పలువురు రైతులు అయోమయంకు గురవుతున్నారు.ఈ మార్పులు చేర్పులు వలన బ్యాంకుల్లోనూ,క్రయవిక్రయాల్లోనూ ఇబ్బందులు అనేక ఇబ్బందులు ఎదురువతు ఒడడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.గత ప్రభుత ్వం లాండ్ టైటిల్ డీడ్ యాక్ట్ అమలులో బాగంగా రైతుల భూవివరాలను స్దిరీకరించాలని ఉత్తర్వులు విడుదల చేసింది.దీంతో రెవిన్యూ అధికారులు ఆన్‌లైన్ రికార్డులను క్షేత్రస్దాయిలో పొలం విస్తీర్ణంతో పోల్చిచూసి,చుట్టుప్రక్కల హంసాయి రైతుల ఆమోదం మేరకు రికార్డులను సరిచేయాల్సిఉంది.అలాకాకుండా క్షేత్రస్దాయికి రెవిన్యూ సిబ్బంది అసలు రాలేదు. రైతులుకి పూర్తిస్దాయి సమాచారం లేదు.ఉపరితలంలో డ్రోన్ కెమెరాల ద్వారా పరిశీలనచేసిరికార్డుల్లో మార్పులు చేర్పులు చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. తద్వారా క్షేత్రస్దాయిలో పొలాలవిస్తీర్ణానికి ఆన్‌లైన్‌డేటాకు ,ఇం తకు ముందే మంజూరుచేసిన పాస్‌బుక్‌లకు తేడాలొచ్చాయి.అయినా సబ్‌కలెక్టర్ స్దాయి అధికారులు సైతం పూర్తిస్దాయిలో విచారించలేదు.దీంతో రికార్డులన్నీ తప్పులు తడకలుగా మారిపోయాయి.ఇందులో బాగంగానే పోకూరుకు చెందిన చీకుర్తి రమణయ్య అనే రైతు సర్వేనంబరు 681లోని తన 89.5సెంట్ల పొలంలో 75సెంట్లును బడేవారిపాలెంకు చెందిన ఓ రైతుకు పదేళ్ల కిందటే అమ్మారు.రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజస్టర్ చేశారు. అయితే రీసర్వే తరువాత ఆన్‌లైన్ రికార్డు చూస్తే 89.5సెంట్లు పొలమును ఆన్‌లైన్‌లో అమ్మినవ్యక్తికి ఎక్కించారు.దీంతో కొనుగోలు దారుడు తను 75సెంట్ల భూమిని మాత్రమే కొనుగోలుచేసినట్లు అగ్రిమెంటు రాసిచ్చారు. అదేవిధంగా చుండి, వలేటివారి పాలెం, పోకూరు, శాఖవరం తదితర గ్రామాల్లో సుమారు 50ఏళ్లకిపైగా వంశపారంపర్యంగా సాగుచేసుకుంటున్న పొలాలను ఫ్రీహోల్డ్ భూమిగా నమోదు చేశారు.ఇలా రైతులుకు గల భూ విస్తీర్ణంలో 2ఎకరాల రైతుకు 2సెంట్లు అని, ఎకరా విస్తీర్ణం 1సెంటు అని 10సెంట్లు ఉంటే 1సెంటు అని ఇలా అసంబద్దమైన అనేక మార్పులు, చేర్పులు చేశారు.ఇలా ఎవరిని అడిగాచేశారు.50ఏళ్లగా వచ్చిన అమెం డెమెంట్లును ఏమిచేశారు. తాజా జీవోలకుఅనుగుణంగా రెవిన్యూ రికార్డుల్లో అప్‌డేట్ చేయకుండా ఎపుడో బ్రిటీష్ ప్రభుత్వం నాటి ఉత్తర్వులకు అనుగుణంగా రికార్డులు తారుమారు చేస్తే ఎలా పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.ఈ విషయాలపై తహసిల్దార్ అబ్దుల్ హమీద్‌ని వివరణ కోరగా ప్రభుత్వం త్వరలో వాస్తవాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు .

## వైద్యులు సమయపాలన పాటించాలి



**నెల్లూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్తవైద్యం :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో పని చేసే డాక్టర్లందరూ సమయపాలన పాటించాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోవిందు సూచించారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అన్ని విభాగాల హెచ్‌ఓడీలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్క డాక్టర్ ఎస్ఆర్ఎస్ హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు. డాక్టర్లు ఎక్కువగా సెలవులు పెట్టొద్దని సూచించారు. రోగులకు ఇబ్బంది లేకుండా సీనియర్ డాక్టర్లు ఓపీలలో పూర్తి సమయం ఉండాలని కోరారు. త్వరలోనే ఎన్ఎంసీ కమిటీ మెడికల్ కళాశాలను, సర్వజన ఆసుపత్రిని తనిఖీ చేయనుందని ఈ లోపు డాక్టర్లు తమతమ విభాగాల పరిధిలో రోగులకు అందిస్తున్న సేవలు, ఆపరేషన్లు, ఇతర సర్వీసులు గురించి డేటా సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలన్నారు. ఆసుపత్రిలో సేవలు పెరిగి ఓపీ సంఖ్య పెరిగితే అదనంగా మెడికల్ కళాశాలకు పీజు సీట్లు వస్తాయన్నారు. అప్పుడు మరింత నాణ్యమైన సేవలను రోగులకు అందించేందుకు వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాల్గొన్నారు.

## కాకర్లపాలెంలో వైద్యశిబిరం



**వలేటివారిపాలెం అక్టోబరు 21, ప్రభాతవార్త :** మండలంలోని కాకర్లపాలెంలో జ్వరాలు విజృంభించాయి. ప్రతి ఇంటిలో జనం జ్వరాలుతో అల్లాడుతున్నారు.వలేటివారిపాలెం,చుండి,కందుకూరు తదితర ప్రాంతాలకెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు. ఈ నేపద్యంలో వలేటివారిపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారిణి మణిదీప్తి ఆధ్వర్యంలో సిబ్బంది సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో చుండి ఎంఎల్‌హెచ్‌పీ శిరీషాతోపాటు పలువురు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్గీయ పులయం నరసింహారావు వర్ధంతి సందర్భంగా అన్న క్యాంటిన్‌లో అన్నదానం



**కావలి రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** స్వర్గీయ పులగం నరసింహారావు 4వ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణంలోని అన్న క్యాంటిన్ నందు సోమవారం ఉదయం టిఫిన్, మద్యాహ్నం, రాత్రి భోజనం మరి యు స్వీట్స్ మొత్తం వెయ్యి మందికి వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మాట్లాడారు. స్వర్గీయ పులగం నరసింహారావు మృతిచెంది నాలుగు సంవత్సరాలు అయిందని, ఆయన జ్ఞాపకార్థం అన్న క్యాంటిన్ నందు ఉచితంగా భోజనవసతి కల్పించడం జరిగిందని తెలియచేశారు. రాబోయే రోజుల్లో కూడా ఆయన పేరుమీద పేదలకు సహాయ సహకారాలు అందచేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పులగం రామారావు, పులగం మోహనరావు, వూసా వెంకట్రావు, లోక్‌సత్తా యం.మాలకొండారెడ్డి, పులగం నరసింహారావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించి రేషన్ షాపుల్లో సరఫరా చేయాలి



**కావలి రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులు, పేదలు కొని తినలేని పరిస్థితి ఏర్పడిందని రేషన్‌షాపుల్లో నిత్యావసర వస్తువ లు తక్కువ ధరలకు ఇవ్వాలని సిపియం మాజీ జిల్లా కమిటి సభ్యులు టి.మాల్యాద్రి తెలియ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని సోమవారం కావలి రెవిన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణకు కావలి మండలం సిపియం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా టి.మాల్యాద్రి మాట్లాడారు. ఇటీవల కాలంలో వర్షాలు పడడం వలన భవన నిర్మాణ పనులులేక కార్మికులు పేద ప్రజలు పస్తులతో బతుకుతున్నారని తెలియచేశారు. రేషన్ షాపుల్లో బియ్యం ఒక్కటే ఇస్తున్నారని, నిత్యావసర వస్తువులు కందిపప్పు, నూనె, చక్కెరలు ఏవి ఇవ్వడంలేదని తెలియచేశారు. కేరళ ప్రభుత్వం ఇచ్చినట్లు రేషన్‌షాపుల్లో పదహారు రకాల వస్తువులు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మన ప్రాంతంలో ఇరువైఐదు కేజిల బియ్యం బస్తా పదహారు వందల రూపాయలు, కిలో కందిపప్పు నూటతొంభై రూపాయలు, పెసరపప్పు నూట నలభై రూపాయలు, పామాయిలు నూట నలభైరూపాయలు, ఎండుమిర్చి రెండువందల యాభైరూపాయలు, తెల్లగడ్డలు నాలుగువందల యాభై, ఉల్లిపాయలు డెబ్బై రూపాయలు, టమోటా అరవై రూపాయలు, వంకాయలు ఎనభై రూపాయలు, దీనికి తోడు కరెంటు చార్జీలు రాష్ట్ర ప్రజలపై ఇరువైవేలకోట్ల రూపాయలు భారం వేస్తున్నారని తెలియచేశారు. నిత్యావసర వస్తువుల ధరలు తక్షణం తగ్గించి పేద ప్రజలు ఆదుకోవాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరడం జరిగిందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షులు పి.సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.రాధాకృష్ణయ్య, సభ్యులు డి.కమలాకర్, సిఐటియు నాయకులు ఎంవి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఓ గోవిందయ్య



**కావలి రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంనందు రెండు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మరియు ముసునూరునందు వడ్డిపాళెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కావలి మండల విద్యాశా ఖాధి కారి బండి గోవిందయ్య సోమవార సందర్శి ంచడం జరిగింది. అందులో భాగంగా విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించడం జరిగింది. విద్యార్థుల యొక్క సామర్థ్యాలను, మధ్యాహ్న భోజన పథకం, మరుగుదొడ్ల పరిశుభ్రత, విద్యార్థుల డ్రాప్ ఔట్ మరియు మనబడి - మనభవిష్యత్తును పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.

## బ్రాందీ షాపులను నియంత్రించాలి



**కావలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** బ్రాందీషాపులను నియంత్రించి బెల్ట్‌షాపులను ఎత్తివేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు యస్.మల్లి డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కావలి ఆర్డీఓ వంశీకృష్ణను కలిసి ఆయనకు వినతిపత్రం అందచేశారు. ఎక్సైజ్ సూపరిండెంట్‌ను కూడా కలుస్తామన్నారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో వచ్చిన కూటమి ప్రభుత్వంలో మద్యం ఏరులైపారుతుందన్నారు. కొత్తగా పెట్టిన షాపులు నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాల ప్రాంతంలో, ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా, హాస్టల్స్, దేవాలయాల పక్కన ఏర్పాటు చేసి నడుపుతున్నారని ఇది అన్యాయమన్నారు. కొత్తగా పెట్టిన మద్యం షాపుల వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళలు, దళిత, గిరిజన కాలనీల్లో పండుగ వాతావరణం ఉందని చెబుతూ..చంద్రబాబు మధ్యాన్ని ఏరులై పారిస్తున్నారన్నారు. ఇష్టం వచ్చినట్లు బ్రాందీషాపులవారు నిబంధనలకు వ్యతిరేకంగా షాపులు నడుపుతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వం నిబంధలనకు వ్యతిరేకంగా ఉన్నవాటిపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బెల్ట్‌షాపులు పెట్టినవారిని, పబ్లిక్‌గా తాగి పడిపోయి గుడ్డలు ఊడదీసుకునేవారిపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, సిహెచ్.జనార్థన్, శ్యాంసన్, యం.మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అమరవీరులను స్మరించుకోవడం మన కర్తవ్యం



**కావలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** పోలీసుల అమర వీరుల్ని స్మరించుకోవడం మన కర్తవ్యమని, వారి త్యాగాలను మననం చేసుకోవాలని కావలి పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. కావలి డిఎస్పీ పి.శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం కావలి ట్రంకురోడ్డులో పోలీసుల అమరవీరుల దినోత్సవ ర్యాలి జరిగింది. ఈ ర్యాలి రూరల్ పోలీసుస్టేషన్ నుంచి కావలి పొట్టిశ్రీరాములు విగ్రహం వరకు సాగింది. పొట్టిశ్రీరాములు సెంటర్‌లో మానవహారంగా నిలబడ్డారు. ఫ్లకార్డులు పట్టుకుని విద్యార్థులు, పోలీసులు అమరవీరులకు జోహార్లు చెబుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కావలి వన్‌టౌన్ సిఐ ఫిరోజ్‌ఖాన్, టూటౌన్ సిఐ శ్రీనివాసరావు, రూరల్ సర్కిల్ సిఐ పాపారావు, తదితరులు పాల్గొని మాట్లాడారు. విధి నిర్వహణలో పోలీసులు అశువులుబాశారన్నారు. వారి త్యాగాలు అందరం మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అశువులుబాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలన్నారు. ఈ ర్యాలిలో కావలి ఒకటవ పట్టణ, రెండవ పట్టణ, రూరల్ పోలీసుస్టేషన్‌ల పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వే గ్రామ సభ



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 21, ప్రభాతవార్త :** మండలం రామన్నపాలెం, రాజుపాలెం పంచాయితీలో భూములకు సంబంధించి రీ సర్వే గ్రామ సభ కార్యక్రమం కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి తెలిపారు. రైతులు వారి భూముల సంబంధించి రీసర్వేలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలని, ప్రతి ఒక్కరు గ్రామ సభకు హాజరై సమస్యలను పరిష్కారం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## చిన్నారులతో ర్యాలి...నవ్విపోదురుగాక



**జలదంకి, అక్టోబర్21, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన జలదంకిలో సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగ నిర్వహించిన ర్యాలిలో ఓ విద్యాసంస్థ అత్యుత్సా హం ప్రదర్శించింది. పోలీసుల మన్నల్ని పొందేందుకు నిర్వహించిన ర్యాలిలో చిన్నారులు పాల్గొనడం అందరిని ఆశ్చర్యానికి గురిచే సింది. ర్యాలి నిర్వహిస్తున్నపుడు ఎండ తీవ్రత ఎక్కువగ వుండడంతో పాపం చిన్నారులకు ప్రమాదం పొంచి వుండేది. ఈర్యాలినిచూసిన ప్రజలు విద్యాసంస్థ బాధ్యులను శాపనార్థాలు పెట్టారు. భాధ్యతారాహిత్యంగ ర్యాలి లో చిన్నారుల్ని పాల్గొనేల చేసినందుకు సంబంధితవిద్యాసంస్థ నిర్వాహకులపై విద్యాశాఖాదికారులు చర్యలు తీసుకోవాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండ చూడాలని తల్లి,దండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## రైల్లోనుంచి జారిపడి వృద్దుడు మృతి

**బిట్రగుంట, అక్టోబర్21, ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని పడుగుపాడు రైల్వేస్టేషన్ ఉత్తరపు వైపున రైల్వే ట్రాక్ దాటుతు సోమవారం గుర్తుతెలియని వృద్దుడు మృతిచెందినట్లు జిఆర్‌పి హెడ్‌కానిస్టేబుల్ వై శ్యామ్‌కుమార్ తెలిపాడు. మృతుడి వయస్సు 65నుంచి75సంవత్సరాలు వుంటుందని, తెలుపురంగు ఫుల్‌హ్యాండ్స్ చొక్కా, తెల్లరంగు కలిగిన బులుగురంగు లుంగి ధరించివున్నట్లు తెలిపాడు. శ్యామనసాయి రంగుకలిగి అతని చొక్కాపై మాక్స్ టైలర్ కోవూరు అని రాసి వుందని కేసు నమోదుచేసి ధర్యాప్తుచేస్తున్నట్లు తెలిపాడు.

## విద్యార్దులతో పోలీసు సిబ్బంది ర్యాలీ



**బిట్రగుంట, అక్టోబర్21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలులో సోమవారం పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగ వివిధ పాఠశా లల విద్యార్థులతో బిట్రగుంట ఎస్ఐ భోర్యానాయక్ తన సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతు విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు నివాళులర్పిస్తు సమాజంలో పోలీసుల విదులు బాధ్యతల గురించి విద్యార్థులకు వివరిం చారు. విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది రాత్రనక పగలనక ఎన్నో సవాళ్ళ నెదుర్కొంటు శాంతి భద్రతలను కాపాడుతానన్నారు. సమాజంలో పౌరులుకూడా వారికి సహకరించి నేరాలు జరగకుండ చూడాల్సిన భాద్యత వుందన్నారు. ఇంకా పలునేరాలకు సంబందించిన చట్టాలు, శిక్షలకు సంబందించికూడా అవగాహన కల్పించారు.

## లైంగిక దాడులకు పాల్పడే వారిని కఠినంగ శిక్షించాలి



**బిట్రగుంట, అక్టోబర్21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో లైంగిక దాడులకు పాల్పడేవారిని కఠినంగ శిక్షించాలని ఆలిండియ మానవహక్కుల సంఘం డిమాండ్ చేసింది. మండల కేంద్రమైన బోగోలులో సోమవారం విలేఖర్లతో మాట్లాడుతు వైఎస్ఆర్ జిల్లా బద్వేలులో 17సంవ్సరాల యువతిపై లైంగిక దాడిచేసి పెట్రోల్‌పోసి తగలబెట్టడం హేయమైన చర్యయని వారుపేర్కొన్నారు. అంతేకాకుండ ఇటీవల నంద్యాల జిల్లా మచ్చుమర్రిలోబాలికపై హత్యాచారం, అనంతపూర్‌లో అత్త, కోడలుపై అత్యాచారం లాంటి సంఘటనలు జరిగాయని వీరందరికి త్వరితగతిన ఉరిశిక్ష విధించేలచట్టాలు అమలు చేయాలని వారు డిమాండ్‌చేశారు. సమావేశంలో ఆలిండియా హ్యూమన్‌రైట్ జిల్ల చీఫ్ దాసరి సునీల్, సెక్రటరి నూరుద్దీన్ జాయింట్ సెక్రటరి బత్తుల రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జలదంకిలో పోలీసు అమరవీరుల దినోత్సవం



**జలదంకి, అక్టోబర్21, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన జలదంకిలో సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగ స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణనుంచి తహసిల్‌దార్ కార్యాలయం వరకు విద్యార్థులచే ర్యాలి నిర్వహించి మానవ హారం చేపట్టారు. అమర వీరులకు ఘన నివాళుల ర్పించారు. ఈ సందర్భంగ ఎస్ఐ లతీఫున్నీషను కూటమి నేతలు చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి, కంచర్ల వినోద్ నాయుడు, మాదిరెడ్డిసుబ్బారెడ్డి, శ్రీసాయి విద్యాసంస్థల అధినేత అయ్యల్‌రెడ్డి తదితరులు దుశ్శాలువాలతో ఘనంగ సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ హరిబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొలాలకు వెళ్ళే బండ్లబాట పునరుద్దరణకు చర్యలు తీసుకోండి



**జలదంకి, అక్టోబర్21, ప్రభాతవార్త:** మాపొలాలకు వెళ్ళే మార్గంలో మొక్కలునాటి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. బాట పునరుద్దరణకు చర్యలుతీసుకొని సాయం చేయాలని రైతులు తహసిల్‌దార్‌కు విజ్ఞప్తిచేసి వినతి పత్రం అందజేశారు. జలదంకి మండలం అన్నవరానికి చెందిన పలువురురైతన్నలు సోమవారం తహసిల్‌దార్ ప్రమీలను కలశారు. గ్రామ క్వారి ఏరియాలలో ఉత్తర ంవైపునుంచి దక్షిణ బాగాన వున్న పొలాలలోకి వెళ్ళేంకుకు ఎన్నో ఏళ్ళనుంచి బండ్లబాటవుందని వివరిం చారు. అయితే ఇటీవల గ్రామానికి చెందిన కోర్సి పాటి రామచంద్రారెడ్డి అనేరైతు తన పట్టాపొలంలోనే కాకు ండ ప్రభుత్వ భూమిలోకూడా మొక్కలునాటి బాటను పూర్తిగ బిగించారని వాపోయారు. దీనివల్ల ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లోతాము అనేక కడగండ్లు ఎదుర్కొంటున్నామని బావురుమాన్నరు. దీనిపై రామచం ద్రారెడ్డితో మాట్లాడి సమస్య పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తిచేసిన ఆయన వినకుండ బాటనుంచి వెళ్ళే ప్రయత్నం చేస్తే కేసులు పెడతామని బెదిరిస్తున్నారని కావున విచారించి తగున్యాయం చేయాల్సిందిగ వారు తహసిల్‌దార్‌ను కోరారు.

## ఘనంగా నిర్వహించిన పోలీస్ అమరవీరుల దినోత్సవం




**ఉదయగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి సర్కిల్ పరిధిలో పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఉదయగిరి పోలీస్ స్టేషన్ ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి హై స్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు విద్యార్థిని విద్యార్థుల చేత భారీ ర్యాలీని నిర్వహించారు అనంతరం బస్టాండ్ సెంటర్లో విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బందిని స్మరించుకొని వారికి ఘన నివాళిని అర్పించారు. పోలీస్ అమరవీరులకు విద్యార్థిని విద్యార్థులు ఘన నివాళి అర్పిస్తూ తాము కూడా ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఉపగయోగపడే విధంగా దేశ సేవకై ముందుండి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశ సమగ్రతను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ రాత్రి పగలు తేడా లేకుండా బంధు ప్రీతిని దూరంగా పెట్టి ప్రజల క్షేమం కొరకు అహర్నిశలు పాటుపడి సమాజంలో ఉండే ప్రతి పౌరులకు తమ ప్రాణాలను సైతం అడ్డుపెట్టి వారి రక్షణకు పాటుపడుతున్న పోలీసు డిపార్ట్మెంట్లోని ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సెల్యూట్ చేస్తున్నట్లు తెలిపారు. సమాజ రక్షణలో భాగంగా అమరులైన పోలీసులకు నివాళులర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్ సుబ్బయ్య హోంగార్డులు ఉదయగిరి ఉన్నత పాఠశాల హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్ పరీక్షలు తప్పనిసరి



**నెల్లూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త-వైద్యం :** ప్రతి ఒక్క మహిళ ఇరవై ఏళ్లు దాటిన తర్వాత రొమ్ము క్యాన్సర్ పరీక్షలను తప్పనిసరిగా చేయించుకోవాలని ఇండియన్ రెడ్ క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ ఎం.నాగేశ్వరరావు సూచించారు. సోమవారం నగరంలోని పొదలకూరు రోడ్డులో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ క్యాన్సర్ హాస్పిటల్‌లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలోనే స్త్రీలలో అన్ని క్యాన్సర్ల కన్నా రొమ్ము క్యాన్సర్‌ను ఎక్కువగా విస్తరిస్తుందని, మన దేశం రొమ్ము క్యాన్సర్‌లో ప్రథమ స్థానంలో ఉందన్నారు. గతంలో 45సంవత్సరాలు దాటిన తర్వాత ఈ వ్యాధి కనిపించేదని, ప్రస్తుతం చిన్న పెద్ద అనే తేడా లేకుండా వ్యాధి విస్తరిస్తుందన్నారు. అందుకు ప్రధాన కారణం మనం నిత్యం జంక్ ఫుడ్‌లను తీసుకోవడం, ఊబకాయం, వ్యాయామం లేనందువల్ల, ప్లాస్టిక్ వస్తువులు ఎక్కువగా వాడటం కూడా కారణమన్నారు. పిల్లలకుపాలు ఇవ్వకపోవడం ఒక కారణమని తెలిపారు. ఈ వ్యాధి భారిన పడకుండా 20 సంవత్సరాలు దాటిన తర్వాత ప్రతి ఒక్క స్త్రీ కనీసం మూడు నెలలకోసారైన నెలసరి తర్వాత పరీక్షలు చేయించాలని తెలిపారు. ఎడమ చేతులతో రొమ్ములను పట్టుకొని మార్పులు ఉంటే వెంటనే వైద్యుని సంప్రదించాలన్నారు. 40 సంవత్సరాలు దాటిన స్త్రీలు సంవత్సరంలో ఒక సారి ఏమి లేప్పటికి రొమ్ముకు మామోగ్రామ్ ఎక్స్‌రేను తీయించుకోవాలని సూచించారు. క్యాన్సర్‌ని ప్రారంభ దశలోనే గుర్తిస్తే, పూర్తి స్థాయిలో నివారించవచ్చన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.లక్ష్మీ, రేడియేషన్ అంకాలజిస్టు డాక్టర్ గీతా ఉష్రశ్రీ, మెడికల్ అంకాలజిస్టు డాక్టర్ ఎం.హేమంత్, రేడియాలజిస్టు డాక్టర్ హరిత రాణి, పెథాలజిస్టు డాక్టర్ నందిత, పేషెంట్ కౌన్సిలర్ కన్యాకుమారి, రెడ్ క్రాస్ మేనేజ్‌మెంట్ కమిటీ మెంబర్ వాకాటి విజయ్ కుమార్‌రెడ్డి, జనరల్ మేనేజర్ భక్తవత్సల రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కేతామన్నేరు వాగు బ్రిడ్జ్ పై నుంచి కిందపడ్డ లారీ



**మర్రిపాడు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం నెల్లూరు -ముంబాయి జాతీయ రహదారిపై కదిరినాయుడుపల్లి వద్ద కేతామన్నేరు వాగు బ్రిడ్జ్ పై నుండి లారీ కిందపడిం ది. 50అడుగుల లోతులో ఉన్న సర్వీస్ రోడ్డుపై నుండి కిందపడడంతో ఇద్దరికి స్వల్ప గాయాలైనాయి. నెల్లూరు నుంచి కడపకు వెళుతుండగా కదిరి నాయుడుపల్లి వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



**అనంతసాగరం, అక్టోబర్21 ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల , పడమటి కంభంపాడు లో సోమవారం సర్పం చ్‌లు కత్తి లావణ్య, చలంశెట్టి పెంచలయ్య, పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య ఆధ్వర్యంలో కళాజాతలో భాగంగా సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జానపద కళావేదిక చక్రపాణి కళాబృందం డయేరియా, మలేరియా, డెంగ్యు తదితర సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

## కోరంలేక మండలమీట్ వాయిద

**బిట్రగుంట, అక్టోబర్21, ప్రభాతవార్త:** బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం కోరంలేక వాయిద వేసినట్లు ఎంపిడిఒ పి సుబ్రహ్మణ్యం తెలిపాడు. త్వరలో సమావేశం తేదీని ఖరారు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## మైనర్ బాలుడు కనిపించట్లేదని స్టేషన్లో ఫిర్యాదు



**ఉదయగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** ఉదయగిరి మండల దుర్గం పల్లి గ్రామానికి చెందిన బొమ్మల రాజేశ్వరి తన కుమారుడు దుమ్మల దశరథ్ కనిపించట్లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దుర్గం పల్లికి చెందిన గుమ్మల రాజేశ్వరి ఉదయగిరి కూరగాయల మార్కెట్లో కూరగాయలు అమ్ముతూ జీవనం సాగిస్తూ ఉంటారని ఆదివారం మధ్యాహ్నం భోజనానికి వెళ్తూ తన కుమారుడైన గుమ్మల దశరధును అంగడిని చూసుకోమని చెప్పి తాను ఇంటికి వెళ్లడం జరిగింది. భోజనం చేసి తిరిగి అంగడి దగ్గరకు వచ్చేసరికి కొడుకు దశరదు కనిపించట్లేదని కూరగాయలకు ఇవ్వాల్సిన 9000 రూపాయల నగదును తీసుకొని వెళ్లిపోయినట్లు అక్కడున్న సీసీ రికార్డులలో నమోదు అయిందని తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఆర్టీసి ప్రయాణీకులకు లక్కిడిప్ ద్వారా బహుమతులు



**కావలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** కావలి ఆర్టీసి ప్రయాణీకులకు లక్కిడిప్ ద్వారా బహుమతులు అందచేయడం జరుగుతుందని కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ప్రయాణీకులను ఆకర్షించేందుకు ఏపియస్‌ఆర్టీసి కావలి డిపో కొత్త పథకాన్ని సోమవారం ప్రారంభించారు. కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటి వైద్యశాల సహకారంతో ఈ పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. కావలి డిపో ఆర్టీసి బస్సుల్లో ఒక పెట్టెను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బస్సులో ప్రయాణించినవారు తమ టిక్కెట్టు వెనక పేరు, ఫోన్ నెంబర్ వ్రాసి పెట్టెలో వేయాలన్నారు. నెలకు ఒకసారి లక్కిడిప్ ద్వారా రూటుకు ఇద్దరు ప్రయాణికులను ఎంపిక చేసి వారికి బహుమతులు అందచేస్తామన్నారు. సోమవారం లక్కిడిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి వారికి విలువైన చీరలు అందచేశామన్నారు. శింగపేట గ్రామానికి చెందిన కడియంపాటి లక్ష్మి, సాయిపేట గ్రామానికి చెందిన శ్రీనిధి, సత్యవోలు అగ్రహారానికి చెందిన పేరారెడ్డి బహుమతులు అందుకున్నారన్నారు. ప్రస్తుతం ఈ పథకం అల్లూరు, కొండాపురం, లింగసముద్రం రూట్లలోని బస్సులకు పరిమితం చేశామన్నారు. ఆయా రూట్ల ప్రజలు ప్రమాద భరితమైన అక్రమ వాహనాల్లో కాక సురక్షితమైన, సౌకర్యవంతమైన ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించాలన్నారు. ఆకర్షణీయమైన బహుమతులు అందుకోవాలన్నారు. ఈ పథకానికి ఆర్థిక సహకారం అందిస్తున్న డాక్టర్ మంచిగంటి రామస్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్‌స్టేషన్ మేనేజర్ యం.రమేష్‌బాబు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ దాకారపు రవిప్రకాష్, ఎడిసి పి.మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## 66వ సారి రక్తదానం చేసిన కండ్లగుంట మధుబాబు నాయుడు



**కావలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** సోమశిల ప్రాజెక్టు మాజీ ఛైర్మన్, రామాయపట్నం పోర్టు సాధనసమితి కన్వీనర్ కండ్లగుంట మధుబాబునాయుడు 66వ సారి రక్తదానం చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. సోమవారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ ఛైర్మన్ దాకారపు రవిప్రకాష్ మాట్లాడారు. కావలి రెడ్‌క్రాస్ ప్రారంభించినప్పటినుండి మధుబాబునాయుడు ప్రతి మూడునెలలకోసారి రక్తదానం చేస్తారన్నారు. ఈ రక్తకేంద్రంలో అత్యధికసార్లు రక్తదానం చేసిన వ్యక్తిగా మధుబాబు గుర్తింపు పొందారన్నారు. ఇప్పటికి పలుసార్లు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రాలు పొందారన్నారు. రెడ్‌క్రాస్ యోగాకేంద్రం కన్వీనర్ హరినారపరెడ్డి మాట్లాడుతూ అనేక సామాజిక అంశాలపై స్పందిస్తూ ప్రజలు, రైతుల తరపున పోరాడే మధుబాబునాయుడు రక్తదాన ఉద్యమంలో యువతకు ఆదర్శప్రాయుడుగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సలాం పోలీస్ - నీత్యాగం మరువము



**వింజమూరు, అక్టోబర్21ప్రభాతవార్త :** శాంతిభద్రతల పరిరక్షణకోసం విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని నేడు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా అమరుల సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళుల ర్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానిక ఎస్ఐ వీరప్రతాప్ పేర్కొన్నారు. వింజమూరులో సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణదినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎస్ఐ వీరప్రతాప్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణ కోసం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి సమాజంలోని శాంతిభద్రతలను కాపాడేందుకు అహర్నిశలు పాటుపడతారన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికి ప్రేరణాత్మకమని వారి స్ఫూర్తితో పోలీసు శాఖ నిరంతరం ప్రజలకోసం సేవలందిస్తుందన్నారు. అమరవీరుల సంస్మరణ ద్వారా ప్రతి ఒక్కరికి దేశభక్తి , విధుల పట్ల నిబద్ధత, సేవా భావం విలువలు దక్కించుకోవాలన్నారు. పోలీసులు కూడా మిలటరీ సైన్యంతో సమానంగా దేశరక్షణకు , ప్రజలకు సేవలందిస్తారన్నారు. వారి ప్రాణాలు అర్పించడం వలనే అనేక చోట్ల శాంతిభద్రతలు కాపాడిన సందర్భాలున్నాయన్నారు. అమర వీరులు చూపిన ధైర్యం, క్రమశిక్షణ ప్రతి పోలీసుకు ఆదర్శమన్నారు. పోలీసు శాఖ ప్రజలకోసం నిస్వార్థంగా సేవలందించడం, ధైర్యసాహసాలు చూపి ప్రజలను రక్షించడం ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. 1959 అక్టోబర్ 21న పోలీసు దళాలపై జరిగిన దురదృష్టకర సంఘటనను గుర్తుచేసుకుంటూ వారి త్యాగాలను స్మరించుకోవడం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. అమరవీరుల త్యాగాలు భారతదేశం కోసం ఇచ్చిన అత్యున్నత సేవలకిందకు వస్తాయని, వారి స్ఫూర్తిని మదిలో దాచుకోవాలన్నారు. అమరవీరుల త్యాగాల స్మరణే మన బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ సుభాన్, శ్రీనివాసులు , ఓంకారం మాధవ, పద్మారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి



**వింజమూరు, అక్టోబర్21ప్రభాతవార్త:** వింజమూరు మండలంలోని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని స్థానిక ఎస్ఐ వీరప్రతాప్ పేర్కొన్నారు. సోమవారం వింజమూరులోని ఆటో డ్రైవర్లకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లైసె న్సులు, వాహన ధృవీకరణ పత్రాలను ఉంచుకోవా లన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకెళితే చర్యలు తప్పవన్నారు. పోలీసుల సూచనలు, సలహాలు పాటించి సురక్షితమైన ప్రయాణాన్ని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎట్టకేలకు జాతీయ రహదారిలో ఆక్రమణల తొలగింపు



**కోవూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారి స్థానిక పడుగుపాడు లారీ స్టాండ్ సమీపంలో రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఆ ప్రాంతంలో గోదాము నిర్మించిన వ్యక్తి వాటిని తొలగించేందుకు ససేమిరా అన్నాడు. దీంతో ఆ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు పూర్తిగా ఆగిపోయాయి. జాతీయ రహదారి అధికారులు తమ స్థలం ఎంతవరకు ఉందో అక్కడికి మార్కింగ్ ఇచ్చినా అక్కడ వరకు తొలగించేందుకు సంబంధిత గోదాము యజమాని అంగీకరించక సోమవారం హుటాహుటిన ఈ ఆక్రమణల విషయమై హైకోర్టులో స్టే కోసం వెళ్లినట్లు సమాచారం వచ్చింది. దీంతో జిల్లా రెవెన్యూ అధికారులు అప్రమత్తమై ఈ గోదాము ప్రాంతంలో ఎక్కడివరకు ఆక్రమణలు ఉన్నాయో అక్కడి వరకు యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఆదేశాలు రావడంతో సోమవారం నేషనల్ హైవే డీఈ నాగిరెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ రామారావుతో పాటు రెవెన్యూ , సర్వేయర్, పోలీస్ శాఖ అధికార సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకుని జేసీబీల ద్వారా ఆక్రమణలు తొలగించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. దీంతో కొంతసేపు ఆ ప్రాంతంలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ఎట్టకేలకు ఆ ప్రాంతంలో ఆక్రమణల తొలగింపుకు శుభం కార్డు పలకడంతో జాతీయ రహదారి అధికారులు ఆ ప్రాంతంలో యుద్ధప్రాతిపదికన తమ పనులు చేసేందుకు ఉపక్రమించారు.

## రైల్లోనుంచిపడి వ్యక్తిమృతి



**బిట్రగుంట, అక్టోబర్21, ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని శ్రీవెంకటేశ్వరపాళెం రైల్వేస్టేషన్‌ల మధ్య ఈ నెల 19 తేదీన రతిసాగర్ ఎక్స్‌ప్రెస్‌లో గోరక్‌పూర్‌నుండి కోయంబత్తూరు కమల్ సియాంసింగ్ తన స్నేహితులతో ప్రయాణిస్తుండగ రైల్లోనుంచి జారిపడి నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందినట్లు జిఆర్‌పి హెడ్ కానిస్టేబుల్ ఎం వెంకటేశ్వరరావు తెలిపాడు. ఈ సంఘటనపై కేసున మోదుచేసి ధర్యాప్తుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మృతుని వయస్సు (31) వుంటుందని ఆయన తెలిపాడు.

## క్యాన్సర్ రహిత కోవూరు నా లక్ష్యం : ఎమ్మెల్యే



**బుచ్చి అక్టోబర్ 21 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విపిఆర్ పౌండేషన్ ఆద్వర్యంలోఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్స్ చేసే పింక్ బస్‌ను కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు క్యాన్సర్ అనగనే అదేదో చికిత్స లేని జబ్బు అన్న భయాందోళనలు విడనాడాలని ఆమె కోరారు. మన దేశంలో క్యాన్సర్ బాధితుల్లో ప్రతి ముగ్గురులో ఇద్దరు వ్యాధి ముదిరిన తరువాతే డాక్టర్లను సంప్రదిస్తున్నారని క్యాన్సర్ అని నిర్దారించి మెరుగైన చికిత్స అందించే లోపే జరగాల్సిన నష్టం జరిగి పోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అవగాహన లేకపోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహల వల్ల క్యాన్సర్ నిర్దారణ ఆలస్యం అవుతుందన్నారు. తొలిదశలోనే చికిత్స చేయడం ద్వారా 90 శాతం క్యాన్సర్ మరణాలను అరికట్ట వచ్చునని అన్నారు. 35 ఏళ్ళు దాటిన ప్రతి మహిళ మూడేళ్ళకు ఒక్క సారైనా మామొగ్రాం పరీక్ష చేయించు కోవాలని కోరారు. కోవూరు మండలంలో 1200 మందికి గాను 127 మంది క్యాన్సర్ అనుమానితులు తేలారన్నారు. వీరిలో చాలా మంది తిరుపతిలో సీమ్స్ హాస్పటల్‌లో మరి కొందరు స్దానికంగా వైద్య సేవలు చేయించుకుంటున్నారని ఆమె తెలిపారు. అవసరమైతే టిటిడి ఆద్వర్యంలోని ప్రాణదానం ట్రస్టు ద్వారా ఉచితంగా సర్జరి కూడా చేయించుకోవచ్చునన్నారు. 35 సంవత్సరాలు నిండిన మహిళందరు ఈ పింక్ బస్ ద్వారా అందించే క్యాన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. స్వచ్చంధంగా సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది, ఆశావర్కర్లుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రజాప్రతినిధులు మరియు పాత్రికేయ సోదరులు సామాజిక భాద్యతగా భావించి విపిఆర్ పౌండేషన్ ద్వారా అందించే ఉచిత క్యాన్సర్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించవల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ,బుచ్చిసిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లు మనోజ్‌కుమార్, డాక్టర్ పద్మజా, మున్సిఫల్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, తహసిల్దారు వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీహరి, స్దానిక కౌన్సిలర్ ప్రత్యూషా, పఠాన్ నస్రీన్, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, బుచ్చి మండలం పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు బత్తల హరికృష్ణా, దొడ్ల కోదండరామిరెడ్డి, ఏటూరు శివరామకృష్ణారెడ్డి, దుగ్గిశెట్టి హరినాద్, తాళ్ల నరసింహస్వామి, వల్లూరు శ్రీనివాసులు, చిలకా బాల కుమార్, ఉసురుపాటి ప్రసాద్ ,వింజం మహేష్‌నాయుడు, దశరద్, జొన్నలగడ్డ శివయ్య, పాల్గోన్నారు. సిఐ శ్రీనివాసులురెడ్డి ,ఎస్ఐ సంతోష్‌రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అమరా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త** కావలి అరుణోదయ క్లాత్ మార్కెట్ వ్యవస్థాపకులు, ప్రముఖ వస్త్ర వ్యాపారి అమరా వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి వైసిపి నేతలతో సోమవారం అమరా నివాసానికి వెళ్లారు. అమరా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వెంట వైసిపి పట్టణ అద్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకటనారాయణ, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, అమరా నాగేశ్వరరావు, అమరా సురేష్, అమరా శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ముందరపాట్టెమ్మ, గంగమ్మతల్లి తిరునాళ్లకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన నిర్వాహకులు



**కావలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయితీలో వెలసిఉన్న శ్రీశ్రీశ్రీ ముందరపొట్టెమ్మతల్లి, శ్రీ గంగమ్మతల్లి కుంభాభిషేక మహోత్సవ తిరునాళ్లకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని నిర్వాహకులు ఆహ్వానించారు. సోమవారం ఆలయ కమిటి నిర్వాహకులు కావలి ఎమ్మెల్యే దగుమాటి కార్యాలయానికి వెళ్లి ఆహ్వానపత్రాన్ని అందచేశారు. 26, 27, 28వ తేదీల్లో తిరునాళ్లను అంగరంగ వైభవంగా నిర్వహిస్తు న్న ట్లు వారు ఎమ్మెల్యేకు తెలిపారు.

## పోలీస్ అన్న పదానికి నిర్వచనం సిఐ వేమారెడ్డి



**సంగం అక్టోబర్ 21 ప్రభాతవార్త** పోలీసులు అంటే కేవలం లా అండ్ ఆర్డర్ కాపాడే వారే కాదు ప్రజల కష్టాలలో పాలుపంచుకునే నిజమైన సమాజ సేవకులు అని సంగం సిఐ వేమారెడ్డి నిరూపించుకున్నారు. సంగంలోని కెనారా బ్యాంకు సమీపంలో రహదారిపై మురుగు నీరు చేరి వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ప్రజలు, వాహనదారులు ఈవిషయాన్ని సిఐ వేమారెడ్డికి దృష్టికి తీసుకొని వెళ్ళగా స్పందించిన ఆయన స్దానికుల సహాయ సహకారాలతో మురుగునీటి తొలగింపుకు శ్రీకారం చుట్టారు. సంగంలోని రహదారిపై దగ్గరండి జెసిబి సహాయంతో రహదారిపక్కనే కాలువ తీయించి మురుగునీటిని అంతా తొలగించారు. రాకపోకల ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. దీంతో వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలందరు ఇలాంటి అధికారులు కావాలంటే సిఐకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి వెళ్లారు.

## ఏంటి దౌర్జన్యం ప్రభుత్వాన్ని ప్రశ్నించిన చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో ఇసుక అమ్మకానికి అడ్డంగా పేదల ఇల్లు ఉన్నాయని, నెల్లూరు 48వ డివిజన్ పొర్లు కట్ట వద్ద టిడిపి నేతలు దౌర్జన్యంగా ఇల్లు ఖాళీ చేయించడాన్ని నెల్లూరు సిటీ వైసిపి నియోజకవర్గ ఇంచార్జి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బాధితులకు అండగా నిలిచారు. నెల్లూరు 48వ డివిజన్ పొర్లు కట్ట వద్ద పేదల నివాసాలను తెలుగుదేశం పార్టీ నేతలు దౌర్జన్యంగా ఖాళీ చేయిస్తున్న విషయాన్ని తెలుసుకుని స్థానిక వైసిపి నేత సిద్ధిక్ నగర వైఎస్ఆర్‌సిపి కార్పొరేటర్లు, నాయకులతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అక్కడికి చేరుకుని బాధితులపై అధికార పార్టీ నేతలు చేస్తున్న ఆగడాలను ఖండించారు. పొర్లు కట్టప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా పేదలు నివాసాలు ఏర్పరచుకొని, కూలీ నాలీ చేసుకుని బతుకుతున్నారని అలాంటి వారిపై అర్ధరాత్రి వేళ దౌర్జన్యం చేసి ఇల్లు కూలగొట్టాలనుకోవడం దారుణమన్నారు. వ్యక్తిగత సంపాతన కోసం ఇసుక తరలించేందుకు నది కట్టను సైతం తొలగించి రోడ్డు వేసేందుకు పేదల ఇళ్లను తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. నది కట్టను తొలగించడం వలన వరదలు వచ్చినప్పుడు ఆ ప్రాంతం అంతా ఇటీవల విజయవాడ తరహాలో పూర్తిగా ముంపునకు గురి అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. వైసిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనారిటీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హంజా హు స్సేని, కార్పొరేటర్లు ఊటుకూరు నాగార్జున, వేలూరు మహేష్, నీలి రాఘవ రావు, వైసిపి నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలిలలో రోబోటిక్ సాంకేతిక గ్రంథ ఆవిష్కరణ



**కోవూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఆటోమిషన్ అండ్ రోబోటిక్స్ ఫర్ ఫామింగ్ అనే సాంకేతిక అంశంపై రచించిన పరిశోధన సిద్దాంత గ్రంథాన్ని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోమిషన్ మరియు రోబోటిక్ సాంకేతికతలు వ్యవసాయ అభివృద్ధికి మరింత దోహదం చేస్తాయన్నారు. దీంతోపాటు వ్యవసాయ ఉత్పాదకతను, దిగుబడిని మరింత పెంపొందించడంతో ఈ సాంకేతిక పరిజ్ఞానం మరింత ప్రయోజనకరంగా ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. ఈ సాంకేతిక గ్రంథం యొక్క రూపకల్పనలో డాక్టర్ కె. పెంచలయ్య, డాక్టర్ కె. శ్రావణ్‌కుమార్, డాక్టర్ జి. సురేష్, తనతోపాటు కృషి చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీలకు లేగుంటపాడు పెంచలబాబు



**కోవూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** కో వూరు మండలం లేగుంటపాడు గ్రామానికిచెందిన పెంచలబాబు ఖోఖోలో పూర్తిస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల ఎంపికల్లో రాష్ట్ర వ్యాప్తంగా రెండవ స్థానం సాధించి నవంబర్ నెలలో బీహార్‌లో జరిగే రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు పెంచలబాబును సోమవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా సన్మానించి జాతీయ స్థా యి పోటీల్లో కూడా అత్యంత ప్రతిభ కనబరచి కోవూరు నియోజకవర్గానికి మ రింత పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు పెంచలబాబును లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించి తనవంతుగా ఆ క్రీడాకారునికి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి.. పెంచలబాబును శాలువా, బంగారు పథకంతో ప్రత్యే కంగా అభినందించారు.

## ఎంఆర్‌పీ రేట్లకే ఎరువులు విక్రయించాలి



కందుకూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త కందుకూరు సబ్ డివిజన్ పరిధిలోని కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల ఎరువుల డీలర్లతో కందుకూరు సహాయ వ్యవసాయ సహాయకులు డాక్టర్ పి.అనసూయ ఎరువుల చట్టం 1985 ప్రకారం దిశా నిర్దేశం చేయడం జరిగింది. అనసూయ మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్ మొదలు అయింది కావున రైతులు వరి, శనగ, పొగాకు, మిరప, జామాయిల్ వేసుకొనుటకు, సాగుకు సిద్ధమవుతున్నారు. కావున డీలర్లు అందరూ తప్పనిసరిగా ధరల పట్టికలో లభ్యమగు ఎరువులు, నిల్వ ఎరువులు, ధరలు పొందుపరచాలని, ఆధార్ కార్డు ద్వారా బయోమెట్రి ఆధారంగా ఎరువులు సరఫరా చేయాలని, తప్పనిసరిగా బిల్ రసీదు రైతుకి ఇవ్వాలని సూచించారు. పీఓఎస్ మిషన్, ఫిజికల్‌గా ఎరువులు సరిచూసుకుని ప్రతి రోజు రిజిస్టర్‌లో పొందుపరచాలని తెలిపారు. ప్రతి ఎరువులను నిర్దేశించిన ఎంఆర్ పి రేట్లకు మాత్రమే విక్రయించాలని ఇతర ఎరువులను లింక్ పెట్టరాదని తెలియజేశారు. డీలరు లైసెన్స్‌లో ఫారం- ఒ జతపరచబడిన తర్వాత మాత్రమే అమ్మకాలు జరపాలని తెలిపారు. ఏదైనా అతిక్రమాలు జరిగినచో అట్టి వారిపై ఎరువుల చట్టం 1985 ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడునని ఆదేశించారు. మండల వ్యవసాయాధికారి వి.రాము మాట్లాడుతూ మార్కెట్‌లో బయో స్టిమ్యులైంట్స్ అందుబాటులో ఉన్నాయని వీటికి తప్పనిసరిగా జి.1, జీ2 సర్టిఫికేట్ తీసుకుని విక్రయాలు జరపాలని సూచించారు. డీలర్లు అందరూ రైతులకు అధికారులకు వారధిగా ఉండి రైతులందరికి సక్రమంగా ఎరువులు అందించాలని కోరారు. పై కార్యక్రమంలో గుడ్లూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం మండల వ్యవసాయాధికారులు బి.రవికుమార్, ఎం.హేమంత్, భరత్‌కుమార్, టి.అబ్రహం లింకన్, 5 మండలాల డీలర్లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



**కోవూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త :** రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సబ్సిడీతో రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆధునిక యంత్ర పరికరాలు గానీ, జిప్సమ్ తదితర వాటిని గానీ ఆశించిన మేర అందించిన దాఖలాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సబ్సిడీతో విత్తనాల పంపిణీకి శ్రీకారం చుట్టింద న్నారు. కోవూరు మండలంలో 96 క్వింటాళ్ల బీపీటీ 5204 రకం, 61 క్వింటాళ్ల కేఎన్ఎం 1638 విత్తనాలను ప్రస్తుతం రైతులకు అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆర్ఎన్ఆర్ 15048 విత్తనాలు కూడా త్వరలో రైతులకు అందించేలా చర్యలు తీసుకుంటామని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. అదేవిధంగా ఎన్ఎల్ఆర్ 34449 రకం కూడా ఏపీ సీడ్స్‌లో అందు బాటులో ఉన్నాయని, రైతులు వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ సర్పంచ్ వై. విజయ, ఎంపీపీ టి. పార్వతి, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, తహసీల్దార్ నిర్మలానందబాబా, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, నేతలు మధుసూదన్‌రావు, అశోక్‌కుమార్, సుబ్బారావు, అల్తాఫ్, మల్లాకార్జున్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, జమీర్, తదితరులు ఉన్నారు.

## వైసిపినేత పులిమి గోపాల్‌రెడ్డి నివాసానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 21 ప్రభాతవార్త** కావలి పట్టణ బుడమగుంట వైసిపి నేత పులిమి గోపాల్‌రెడ్డి నూతన గృహప్రవేశం చేయడంతో వారి నివాసానికి కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి వైసిపి నేతలతో సోమవారం వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నివాసంలో కొద్దిసేపు ముచ్చటించారు. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వెంట వైసిపి పట్టణ అద్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపినేత చెన్ను ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్ తనీఖి చేసిన అసిస్టెంట్ కమీషనర్



**కోవూరు అక్టోబర్ 21 ప్రభాతవార్త** కోవూరు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయాన్ని సోమవారం జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ పి.దయాసాగర్ ఆఖస్మికంగా తనీఖి చేశారు. ఈ సందర్బంగా ఆయన ఎక్సైజ్ సిఐ కిషోర్‌తో సర్కిల్ పరిధిలోని మద్యంషాపులకు సంబందించిన పలువివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ షాపులకు సంబందించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు .ఈకార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు ఎస్‌కె మహబూబాషా ,ప్రతాప్ కుమార్ లున్నారు.

## రాళ్లపాడు మంచినీటిశుద్ధిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలి

**కందుకూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గానికి సాగు, తాగునీటి సరఫరాకు తలమానికమైన రాళ్లపాడు ప్రాజెక్టు ఉండి నూటమూడు గ్రామాలకు పైగా మంచినీటి సరఫరా జరుగుతుందని మంచినీటిని శుద్ధి చేయడంలో సరైన మార్గదర్శకాలు చేపట్టడం లేదు శుద్ధి కార్యక్రమం త్వరితగతిన చేపట్టి గ్రామాలకు సురక్షిత నీటిని అందించి ప్రజల ఆరోగ్య పరిరక్షణ చేయాలని కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ దివి శివరాం సోమవారం సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజను కలిసి వివరించడం జరిగింది. ఈ మధ్య రాళ్లపాడు ప్రాజెక్టు సందర్శించినప్పుడు ప్రాజెక్టులో నీటిని శుద్ధి ట్యాంకర్ దగ్గర నీటిని, సరఫరా కుళాయి దగ్గర నీటిని సేకరించి టెస్టింగ్‌కు పంపించడం జరిగింది. తాగునీటికి ఉండాల్సిన కార్వలిటీ లేనందున ఆ రిపోర్ట్స్‌ను సబ్ కలెక్టర్‌కు అందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అదే విధంగా ప్రభుత్వం కూడా నీటి నాణ్యతను పరిశీలించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాళ్లపాడు ప్రాజెక్టులో చేపలు సహజ సిద్దంగా పెంచడం కాకుండా వ్యర్థాలను తీసుకువచ్చి చేపలకు ఫీడింగ్ ఇవ్వడం ద్వారా నీరు కలుషితమై అనేక విధాల సమస్యలు స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్నారని వివరించారు. చేపల పెంపకంపైన కూడా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ల్యాబ్ రిపోర్ట్స్ సబ్ కలెక్టర్‌కు అందించిన వారిలో అభివృద్ధి మండలి ఉపాధ్యక్షులు షేక్ రఫీ, ట్రెజరర్ కాకుమాని మాధవరావు, గౌరవ సభ్యులు పోకూరి మాల కొండయ్య, తోకల వెంకటేశ్వర్లు, చింతరబోయిన నరేష్, గాండ్ల హరిప్రసాద్, షేక్ జిలాని, అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు పర్యవేక్షణకు అన్ని విధాలుగా తగిన చర్యలు తీసుకుని సాగు, తాగునీటి సరఫరాకు ఎటువంటి అవాంతరాలు లేకుండా చేస్తామని తెలిపారు.

## పోలీసు అమరుడు లేళ్ల శంకర్‌కు ఘన నివాళులర్పించిన సీఐ, ఎస్సై



**గుడ్లూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని గుడ్లూరు మండలం మోచర్ల గ్రామంలో పోలీసు అమరవీరులు లేళ్ల శంకర్ విగ్రహానికి గుడ్లూరు సీఐ జి.మం గా రావు, ఎస్సై వి.వెంకటరావులు నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరులు లేళ్ల శంకర్ ఇంకా పోలీసు హృదయాల్లోనూ, ప్రజల హృదయాల్లో నిలిచి ఉన్నారన్నారు. ప్రజా రక్షణ పోలీసు అమర వీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారందరికి మనందరి తరపున హృదయ పూర్వకంగా నివాళులర్పిస్తున్నామన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కండి



**నెల్లూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త -వైద్యం** ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నెల్లూరు నగరంలోని సంతపేటలో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నాయకులతో మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత ప్రభుత్వం చేసిందేమి లేదని, మళ్లీ ఆత్మకూరు అభివృద్ధిని పట్టాలెక్కించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు మంత్రి అన్నారు. ఆత్మకూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు స్థానిక నాయకులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామన్నారు. పట్టణంలో ఎల్ఈడీ లైట్లు, అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడతామన్నారు. 9 కోట్లతో తాగునీటి స్కీం పనులు చేపట్టామని, దీంతో ఆత్మకూరు ప్రజల దాహార్తి శాశ్వతంగా తీరనుందన్నారు. ఆత్మకూరు సమీపంలోని టిడ్కో ఇళ్లల్లో అన్ని సౌకర్యాల కల్పకు చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు పట్టణంలో పారిశుద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, అన్ని వార్డుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని, ఎవరైనా పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చూపితే వెంటనే సస్పెండ్ చేస్తామన్నారు. త్వరలో ఆత్మకూరులో బీసీ బాలికల రెసిడెన్షియల్ కళాశాలను, ఆర్‌అండ్‌బి అతిథి గృహాలను ఆయా శాఖల మంత్రులతో ప్రారంభిం చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. తహశీల్దార్ కార్యాలయం కూడా పూర్తి కావచ్చిందన్న మంత్రి త్వరలోనే నూతన షాదీ మంజిల్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. పట్టణంలోని అన్ని రోడ్లను ఆధునీకరిస్తామన్నారు. పార్కుల అభివృద్ధి, ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఆత్మకూరు పట్టణంలో చేపట్టనున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక నాయకులందరూ భాగస్వామ్యమై తమ వంతు సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు సుఖవాసి శ్రీనివాస్, సభ్యత్వ నమోదు పరిశీలకులు కార్తీక్, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు, మెట్టుకూరు ధనుంజయరెడ్డి, ఆత్మకూరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## నూతన విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దంపతులు



**మనుబోలు, అక్టోబర్ 21, ప్రభాతవార్త** మనుబోలు మండలంలోని బద్దెవోలులో శ్రీ కామాక్షిదేవి సమేతా శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం నూతన విగ్రహాల ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవంలో సర్వేపల్లిఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జ్యోతి దంపతులు, టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు. పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని సోమిరెడ్డి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామలింగేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని సోమిరెడ్డి ఆకాంక్షించారు.

## నియోజకర్గం అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



**సీతారామపురం అక్టోబర్ 21 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని గ్రామాల నుండి అభివృద్ధి మొదలౌతుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కున్నారు. సోమవారం పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా సీతారామపురం మండలంలోని గుండుపల్లి, సీతారామపురం, బసినేని పల్లి పంచాయితీలలో ఆయన పర్యటించి సీసిరోడ్లు నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలా ఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎల్లవేళలా ప్రజలకు తోడుగా ఉంటు పనిచేస్తానని నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మించి గ్రామాల అబివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సీతారామపురం మండలంలో కోటి 27 లక్షల రూపాయాలతో సిసిరోడ్ల నిర్మాణాలను చేపడతామని ప్రతి గ్రామం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధివైపు నడిచేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ప్రణాళికలు రూపొందించారని వారి సూచనల మేరకు మరెన్నో అభివృద్ధి పథకాలను కార్యక్రమాలను నియోజకవర్గంలో చేసి వలసలను నివారించి ప్రతి ఒక్కరిని ఆర్ధికంగా బలోపేతం చేసే విధంగా పనిచేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి, సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి భాగ్యమ్మ జనసేన నియోజకవర్గం నాయకులు బోగినేని కాశీరావు, బోగినేని కాశీరత్తయ్య, ఆలూరు రవీంద్ర, గద్దం వెంకటయ్య, ఎంపిడిఓ బాస్కర్, విఒపిఆర్‌డి భార్గవి, ఎపిడి గాయిత్రిదేవి, ఎంపిఓ సుహాసిని, సీతారామపురం బిట్,2 ఎంపిటిసి తమ్మిశెట్టి వెం కట సుబ్బమ్మ, సర్పంచ్‌లు గాజుల పల్లి భారతీ, ముత్తూరు వెంకట సుబ్బయ్య, సీనియర్‌నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, మొత్తం శెట్టి వెంకటేశ్వర్లు, వెంగ ళశెట్టి వెంకటేశ్వర్లు, దేవర వెంకటేశ్వర్లు, యడమ ప్రవీణ్, పిడుగు రమేష్, సింగాల నాగేష్, జాషువా, ఇజ్రాయిల్, రఘురామయ్య, జోదు ఓబయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## లాయర్ పట్టా అందుకున్న ఉదయగిరి వాసి



**ఉదయగిరి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం మాసాయ పేట గ్రామానికి చెందిన తు మ్మల కిరణ్ సోమవారం నాడు అమరావతి లోని హైకోర్టు బార్ కౌన్సిల్ నందు సభ్యత్వం తీసుకోవడం జరిగిందని తెలిపారు ప్రభాతవా ర్తతో ప్రత్యేకంగా మాట్లాడుతూ తన తండ్రి అయిన తుమ్మల రమణయ్య పేదవారికి చేతనైన సహాయం చేస్తూ అందరి ప్రేమాభిమానాలు పొందారిని గుర్తు చేశారు. తాను పేదవారికి సహాయకా రిగా ఉంటూ వారి కష్టనష్టాలు పాలుపంచు కోటానికి ఒక ఉన్నతమైన స్థానాన్ని కావాలని కోరుకుని లాయర్‌గా తన జీవితా న్ని సాగిం చాలని నిర్ణయించుకున్నానని తెలిపారు అందుకు ఎంతో ఖర్చు అవు తుందని తెలిసి చాలా భయపడ్డానని కానీ ఉదయగిరి నియోజకవర్గ శాసనస భ్యులు కాకర్ల సురేష్ ,ఆయన కుటుంబం తనకు ఎంతో సహాయం చేసి నాడు లాయరుగా ఉత్తీర్ణత సాధించి హైకోర్టు బార్ కౌన్సిల్లో మెంబర్ గా నిల వడానికి తనకు వెన్నుదన్నుగా నిలిచారని తెలిపారు. తన ప్రతి కష్టంలోనూ తోడుగా ఉండి తన విజయానికి పూర్తి సహకారం అందించిన కాకర్ల కుటుం బా నికి తాను ఎంతో రుణపడి ఉన్నానని వారి సహాయానికి తాను తన కుటుంబం కృతజ్ఞత తెలుపుతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో పేదవారికి న్యాయ పరమైన విషయాలలో అండగా ఉండి వారికి సహాయపడటానికి కృషి చేస్తానని అన్నారు.